# హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే ఖాబర్దార్

**- కోనేరు మూసివేసిన కారకులను శిక్షించాలి: ఎంపీ డికె అరుణ**



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై7:** గత మూడురోజులుగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పాత బజార్ వద్ద పెద్ద గుట్ట పై వెలసిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం దగ్గర వున్న కోనేరు పూడ్చివేసిన ఘటన నేపథ్యంలో కోనేరు పూడ్చివేత ఘటనపై ఎంపీ డికె అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా కూల్చేస్తారని ప్రశ్నించిన ఎంపీ డికె అరుణ ఈ ఘటన జడ్చర్ల సిఐ ఆది రెడ్డి,ఇతర ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ఆరా తీసిన ఎంపీ డికె అరుణ.పెద్దగుట్టపై నిబంధనలకు విరుద్ధంగా కూల్చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఆమె అన్నారు.ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వారు ఎంతటి వారైనా వదలొద్దు అని పోలీసు అధికారులు సూచించారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డికె అరుణ అన్నారు.హిందువుల మనోభావాలు దెబ్బతీయాలనీ చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని డికె అరుణ పేర్కొన్నారు.

# డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి బీజేపీలోకి చేరికలు

**తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),జూలై7:** మండలలోని నందిగామ గ్రామం నుండి నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి రెడ్డి అధ్యక్షతన చేరికల కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,ముఖ్య అతిథిలుగా విచ్చేసి నందిగామ గ్రామం నుండి బోగుల రవీందర్, మేడిపల్లి ప్రవీణ్, మేడిపల్లి విష్ణు,మేడిపల్లి రామనాథ న్, మేడిపల్లిరమేష్, బోగులరాజేందర్, బోగులలింగమూర్తి,మేడిపల్లిప్రదీప్, భాస్కర్,మైల సునీల్, తరుణ్ లనుకండువాకప్పిపార్టీలోకిఆహ్వానించడం జరిగింది. నియోజకవర్గ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లా డుతూ.. పార్టీలో చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్ర మంలోయువ మోర్చ నియోజకవర్గ ఇన్చార్జ్ కొంకిస విగ్నేష్ గౌడ్,ఐటీ,సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ గుడేపు రంజిత్,యువ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్, యువమోర్చా నల్లబెల్లి మండల అధ్యక్షులు సుధాగాని ప్రమోద్, బూత్ అధ్యక్షు లు అబ్బరబోయిన రాజు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై7:** సీనియర్ జర్నలిస్టు బొడ్డు అశోక్,రజిత కూతుర్లు జాగృతి చేతన శారీ ఫ్యాంక్షన్లకు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు హాజరై ఆశీర్వదించారు.ఆదివారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్ లోజరిగిన జర్నలిస్ట్ బొడ్డు అశోక్ కూతుర్లు జాగృతి చేతన కుమారుడు అద్వైత్ కుమార్ పంచ కట్టు, శారీఫాంక్షన్ వేడుకలలో పాల్గొన నెల్లికుదురు మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్ మండల సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.



# గ్రూప్స్ విద్యార్థులకు అండగా జీనియస్ అకాడమీ చైర్మన్ రఘు దీపక

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు)జూలై7:** నాణ్యత మైన విద్య బోధన,ఉన్నతమైన విద్యావంతులతో బోధన కల్పిస్తున్నటువంటి జీనియస్ అకాడమీ.దాదాపు పది సంవత్సరాల అనుభవంతో నిరుద్యోగులకు అతి తక్కువ ఖర్చుతో విద్యాబోధన అందిస్తున్న రఘు దీపక.తెలుగు రాష్ట్రాలలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ముఖ్యంగా గ్రూప్స్ అభ్యర్థులకు ఇతర కాంపిటీటివ్ పరీక్షలకు అండగా నిలుస్తానని తాను సహకరిస్తానని తెలిపారు. గత పది సంవత్సరాలుగా తాను ఎన్నో పుస్తకాలను రచించి, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకు అతి తక్కువ ఖర్చుతో , కంటెంట్,క్వాలిటీ ఉన్న పుస్తకాలను మార్కెట్లోకి విడుదల చేయడం జరిగింది.రఘు దీపక రచించిన పుస్తకాలు ముఖ్యంగా నిరుపేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఆన్లైన్,ఆఫ్లైన్ పద్ధతిలో విద్యార్థులకు విద్య బోధన అందిస్తున్నటువంటి జీనియస్ పబ్లికేషన్ చైర్మన్ రఘు దీపక నిరుద్యోగులకు సలహాలు,సూచనలు అందించడం జరిగింది.ఇట్టి విషయంలో ఎంతో కష్టపడితే గాని ముఖ్యంగా గ్రూప్స్ పోటీ పరీక్షలలో విజయం సాధించలేమని అన్నారు.ఎంతో కష్టపడి తల్లిదండ్రులు వారి మీద పెట్టుకున్నటువంటి ఆశలు వారు నెరవేర్చాలని, క్రమశిక్షణతో చదువు పట్ల ఆసక్తి చూపి వారు విజయం సాధించాలని తెలిపారు.అతి తక్కువ సమయంలో ప్రిపరేషన్ స్ట్రాటజీ,సిలబస్ గురించి వివరించారు.జీనియస్ ఆన్లైన్ ద్వారా టెస్ట్ సిరీస్,మాక్ టెస్ట్ లు జీనియస్ ఆన్లైన్ ఆప్ లో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ఆన్లైన్,ఆఫ్లైన్ పద్ధతిలో బోధన కల్పిస్తున్నటువంటి జీనియస్ పబ్లికేషన్స్,జీనియస్ ఆన్లైన్ ని సద్వినియం చేసుకోవాలని వారు అన్నారు.ఇలాంటి గొప్ప అకాడమీకి ఉపాధ్యాయులకి ప్రభుత్వం కూడా అండగా ఉండాలని జర్నలిస్టు సంఘాలు కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ విద్యార్థులకు,వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను రఘు దీపక ప్రవేశపెట్టినటువంటి ఆన్లైన్,ఆఫ్లైన్ అకాడమీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




# మోంట్ ఫోర్ట్ హై స్కూల్ ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెరిమోనీ

**-ముఖ్య అతిథిగా డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎ.నరేష్ కుమార్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూలై7:** గుట్టలబజార్ లోని మోంట్ ఫోర్ట్ హై స్కూల్ లో శనివారం ఉదయం ఇన్వెస్టిట్యూర్ సెరిమోనీ (స్టుడెంట్ ఓత్ టేకింగ్ ) పిల్లలను ఆయా విభాగాలలో ఎంపిక చేసి వారితో నూతన విద్యార్థి మండలి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఏ.నరేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పతాక ఆవిష్కరణ చేసి లీడర్స్ గా ఎన్నికైన విద్యార్థినీ,విద్యార్థులతో ప్రమాణస్వీకారం చేయించి వారికి బ్యాడ్జ్లని అలంకరించారు.




అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్నప్పటి నుండి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ,వారి బాధ్యతలు సక్రమంగా చేపడుతూ, మున్ముందు సమాజంలో వారు అన్ని రంగాల్లో రాణించే విధంగా ఎదగాలని ఆశించారు. అందుకు దోహదపడే ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించటం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్,బ్రదర్ జోస్,బ్రదర్ థామస్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సై మృతదేహంతో జాతీయ రహదారిపై రాస్తారోకో...

**- ఎస్సై మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి**

**- సిఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి**

**- మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),జూలై7:** ఇటువల ఉన్నత అధికారివేధింపుల కారణంగా ఆత్మహత్య యత్నానికి పాల్పడి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ



ప్రాణాలు కోల్పోయిన అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు సిఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేసి రిమాండ్ చేయాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సై మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు.ఎస్సై భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం, ఐదు ఎకరాల భూమితో పాటు రాజీవ్ గృహం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఏసీబీ కిరణ్ కుమార్ న్యాయం చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుంచి హామీ వచ్చేవరకు రాస్తారోకో విరమించేది లేదని రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మాజీ జడ్పీటీసీ సభ్యు రాలు పెద్ది స్వప్న మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్, బానోతు సారంగపాణి, నేదళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు,కుటుంబ సభ్యులు,రజాతన పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ మాదిగ 59వ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై7:** ఎమ్మార్పిఎస్ జడ్చర్ల మండలం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 59వ జన్మదినం సందర్భంగా జడ్చర్ల పట్టణ పరిధిలోని సిగ్నల్ గడ్డ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పిఎస్ జెండాను ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు వినోద్ మాదిగ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి,నినాదాలు చేస్తూ కేక్ కట్ చేశారు. ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాలి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య హాజరై మాట్లాడుతూ సమాజంలో మాదిగలు కులం పేరు చెప్పుకొని హుందాగా ఉంటున్నారంటే కేవలం ఎమ్మార్పిఎస్ పోరాట ఫలితమే అన్నారు.అట్టి ఉద్యమానికి 30 సంవత్సరాలుగా నాయకత్వం వహిస్తున్న మందకృష్ణ మాదిగ సమాజంలోని అన్ని వర్గాలకు మేలు చేయించే విధంగా ఇటు రాష్ట్రం,అటు కేంద్ర



ప్రభుత్వాలపై పోరాటాలు చేసి మొన్నటికి మొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వృద్ధులకు వితంతువులకు 6000 పెన్షన్లు సాధించిన పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు,అంతే కాకుండా ప్రమోషన్లలో రిజర్వేషన్,ఆరుకిలోల బియ్యం కోటా,ఆరోగ్యశ్రీ,ఒంటరి మహిళలకు పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు,ఇలా అన్ని వర్గాలకు న్యాయంగా ఫలాలు అందించిన ఘనత మందకృష్ణ మాదిగ కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ టైగర్ జంగయ్య మాదిగ,మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకులు మోహన్ రాజ్,ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు దగ్గుల బాలరాజు,సీనియర్ నాయకులు ఖార?నా వెంకటయ్యమాదిగ, కొంగళి నాగరాజు మాదిగ,జిల్లా నాయకులు కరాటే శ్రీనుమాదిగ, లింగంపేట్ భీమ్ రాజ్, వేముల నర్సిములు,అడ్వకేట్ కొంగళి శ్రీకాంత్ మాదిగ, బచ్చయ్య,కొండేడ్ మల్లేష్ మాదిగ,ఎమ్మార్పిఎస్ మండల నాయ కులు కందూరి యాదయ్య, చెన్నకేశవులు, నాగేష్, యాదయ్య,లింగంపేట్కృష్ణయ్య,జగన్,కృష్ణ,ఉషన్నలు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాయక స్వామి ఆలయం పరిరక్షణ కమిటీ ఎన్నిక

**-నేడు జడ్చర్ల బంద్కు పిలుపునిచ్చిన హిందూ ధార్మిక సంఘాలు**

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై7:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పాత బజార్ వద్ద పెద్ద గుట్ట పై వెలసిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం దగ్గర వున్న కోనేరు ను శుక్రవారం పూడ్చివేసిన ఘటన నేపథ్యంలో ఆదివారం హనుమాన్ దేవాలయం లో జరిగిన హిందూ ధార్మిక సంఘాలు యువకులు భక్తులు పార్టీలకు అతీతంగా రాజకీయ పార్టీల నాయకులు సమావేశమయ్యారు,ఈ సందర్భంగా 25 మందితో శ్రీ



రంగనాయక స్వామి ఆలయ పరిరక్షణ కమిటీని ఎన్నుకున్నారు.ఈ కమిటీలో కాలవ రాంరెడ్డి , శ్రీనివాస్ యాదవ్ బొమ్మల నాగరాజు ఈటె శ్రీను నరేష్ నరేష్ భారతి విక్కీ సంతోష్ చారి శివకుమార్ ఎడ్ల భరత్ గౌడ్ నరసింహ యాదవ్ కే, శ్రీనివాస్ బి,బాల్ రాజు కే, శంకర్ యస్, కిరణ్ పాత బజార్ శివ సి,రఘు బాలు గౌడ్ మురళి కృష్ణ ఎడ్ల రఘు వంశీ గౌడ్ యాదగిరి యాదవ్ ఒర్సు నరేష్ ఎన్ బాల్ రాజు టి, రాఘవేందర్ నర్రి ప్రతాప్ రెడ్డి లను పరిరక్షణ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.**నేడు జడ్చర్ల బంద్కు పిలుపు:**ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంఘాలు రంగనాయక స్వామి ఆలయం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జడ్చర్ల లో నేడు బంద్ కు పిలుపునిచ్చారు.హిందూవుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఈ దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బంద్ కు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.ఈ బంద్ లో జడ్చర్ల పట్టణ ప్రముఖులు యువకులు భక్తులు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొన్నాలని కోరారు.వ్యాపార వాణిజ్య స్కూల్ లు కాలేజీ లు బంద్ కు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

